క్లుప్తంగా

ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభం



గుడివాడ టౌన్: పట్టణ ప్రజల చిరకాల వాంఛ త్వరలో నెరవేరనుంది. పట్టణంలోని రైల్వే లైన్లపై ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఇప్పటికే శంకుస్థాపనలు పూర్తికాగా మున్సిపల్ అధికారులు నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ లైన్లను తొలగించారు. రెవెన్యూ అధికారులు సర్వీస్ రోడ్ల నిర్మాణానికి కావలసిన స్థల సేకరణ పూర్తి చేసి నష్టపరిహారాన్ని కూడా అందించడంతో ఓ పక్క భవనాలు తొలగించే కార్యక్రమం వారం రోజుల క్రితం ప్రారంభించారు. ఈ రెండు పనులు పూర్తికావడంతో రూ.320 కోట్లతో నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులకు కాంట్రాక్టర్లు శ్రీకారం చుట్టారు. శుక్రవారం మౌలిక వసతులు ఏర్పాటులో భాగంగా బోర్లువేసే పనులను మొదలుపెట్టారు. 20 నెలలకు ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తిచేసేలా కాంట్రాక్టర్ ఒప్పందం కుదుర్చుకోవడంతో పనులు చకచకా సాగుతున్నాయి.

రేపు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



గుడ్లవల్లేరు: మండలంలోని అంగలూరులో ఎంపీ వల్లభనేని బాలశౌరి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఆదివారం జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పర్యటించనున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దుక్కిపాటి శశిభూషణ్ తెలిపారు. రూ.32 లక్షల ఎంపీ నిధులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమిపూజ చేయనున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం, జెడ్పీ నిధులు, పంచాయతీ సంయుక్తంగా రూ.16.60 లక్షలతో నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్లను ప్రారంభించనున్నారని చెప్పారు.

సీఎం జగన్‌పైనే ప్రజల నమ్మకం

ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: రాష్ట్రంలో సంతృప్తికర స్థాయిలో సంక్షేమ పథకాలను ప్రతి ఏటా క్రమం తప్పకుండా అమలుచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. కైకలూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరి ఎమ్మెల్సీగా ఎన్నికైన జయమంగళ మొదటి సారి పార్టీ కార్యాలయానికి రావడంతో సందడి నెలకొంది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి గృహసారథులు, వలంటీర్లు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ మాట్లాడుతూ ఆటపాకలో తాను నివసిస్తున్న ఇంటిని రెండు జిల్లాల ఎమ్మెల్సీ కార్యాలయంగా ఉపయోగిస్తామని చెప్పారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భట్రాజు శివాజీ, నాయకులు సయ్యపురాజు గుర్రాజు, దండే రవిప్రకాష్ పాల్గొన్నారు.

హైదరాబాద్ వెళ్లి పింఛన్ అందజేత



పామర్రు: పామర్రుకు చెందిన దివ్యాంగుడు తోట బిక్షాలరావు అనారోగ్య కారణాలతో గత 15 రోజులుగా హైదరాబాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. 14వ వార్డుకు చెందిన వలంటీర్ ఆర్.గోపి వెంకటరామ్ శుక్రవారం బిక్షాలరావు ఉండే ప్రాంతానికి వెళ్లి రూ.3 వేల పింఛను సొమ్ము అందించాడు. ఇంత దూరం వచ్చి పింఛన్ ఇచ్చిన వలంటీర్‌ను బిక్షాలరావు కుటుంబ సభ్యులు అభినందించారు.

ప్రభుత్వ పనితీరును వివరించాలి

గుడ్లవల్లేరు: మండలంలో 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న 'జగనన్నే మాభవిష్యత్తు' కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లు, స్టిక్కర్లను గుడ్లవల్లేరులో శుక్రవారం గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి ఆవిష్కరించారు. ప్రభుత్వ పనితీరును వివరించాలని కోరారు. వైఎస్సార్ సీపీ గుడ్లవల్లేరు మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ కొత్తూరి లక్ష్మీనారాయణ, వైఎస్సార్ సీపీ గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు శాయన రవికుమార్, ఎంపీపీ కొడాలి సురేష్ తదితరులు పాల్గొన్నారు

జగనన్నతోనే రాష్ట్ర భవిష్యత్తు

- ఎమ్మెల్యేలు కైలే, డీఎన్నార్
- సంక్షేమ పాలనపై అభిప్రాయాల సేకరణ



కుమ్మమూరులో స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్, పరిశీలకులు సోంబాబు



కైకలూరులో జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్

తోట్లవల్లూరు: రాష్ట్ర ప్రజల భవిష్యత్తు సీఎం జగన్‌తోనే అని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని గరికపర్రు సచివాలయ పరిధిలో కుమ్మమూరు గ్రామం నుంచి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జగనన్నే మా భవిష్యత్తుకు సంబంధించిన ప్రచార కిట్లను సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు అందించారు. మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వానికి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి పాలనలో ఉన్న వ్యత్యాసాలను ప్రజలు గమనించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. సీఎం జగన్ గత ముఖ్యమంత్రులకు భిన్నంగా చేసిన మంచినే చెబుతూ, నేరుగా వలంటీర్లు, గృహసారథులను ఇంటికే పంపి పాలన నచ్చితేనే ఆశీర్వదించమని కోరుతున్నారన్నారు. చరిత్రలో ఏ నాయకుడూ చేయని విధంగా సీఎం జగన్ ప్రజాక్షేత్రంలో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారని వివరించారు. ప్రజల ఇష్టం, సంతోషంతోనే స్టిక్కర్లు ఇళ్లకు అంటిస్తారు తప్ప ఎలాంటి ఒత్తిడి ఉండదన్నారు. నియోజకవర్గ పరిశీలకులు సోంబాబు, మండల కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామమోహన్ రెడ్డి, సర్పంచ్ బొమ్మారెడ్డి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మోర్ల రామచంద్రరావు, గరికపర్రు సచివాలయ కన్వీనర్లు వీరంకి రాము, వల్లూరు శశిభూషణ్, రాణి పాల్గొన్నారు.

గుడివాడ రూరల్: 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం కరపత్రాలను శుక్రవారం ఎంపీపీ గద్దే పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, పార్టీ నాయకులు ఆవిష్కరించారు. మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్‌లు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గొర్రె పాండురంగరావు, చిన్ని సత్యదుర్గాప్రసాద్, గద్దే వెంకటరామాంజనేయులు (రాము), మండల సచివాలయ కన్వీనర్ కారే జోసఫ్‌లు పాల్గొన్నారు.

పామర్రు: స్థానిక 20వ వార్డులో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని శుక్రవారం పామర్రు వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి ఇంటింటికీ తిరిగారు. స్టిక్కలర్లను అంటించారు. పాలనపై అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జనగ్ అనే మాట ప్రజల నుంచి వచ్చిన నినాదమని అన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు ధనాల కృపావతి, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, మండల రైతు సలహా మండలి అధ్యక్షుడు అరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, వార్డు మెంబరు కూతాడి లక్ష్మీ శశిరేఖ, పార్టీనాయకులు బి. అప్పిరెడ్డి, ధనాల నాగేంద్ర, ధనాల చిన్న, గృహసారథులు ఆరేపల్లి రాంబాబు, అబ్దుల్ బాజానీ, కుంభారవి, వలంటీర్లు ఆరేపల్లి విజయలక్ష్మి, పరసా అనిత పాల్గొన్నారు.

పామర్రు(పమిడిముక్కల): మంటాడ సచివాలయం రెడ్డి పాలెం పరిధిలో శుక్రవారం 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం సచివాలయ కన్వీనర్ దారపు రమాదేవిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజా మద్దతు పుస్తకం ద్వారా జగనన్న పరిపాలన ఏ విధంగా ఉందో తెలుసుకుంటూ నివేదిక తయారు చేస్తున్నామన్నారు. 14 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని రకాల పనులు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కంభపు రాంబాబు, ఎంపీటీసీ మేరుగ లక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు కోడెబోయిన కోటేశ్వరరావు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: మండలంలోని అంగలూరులో వలంటీర్లు, గృహ సారథులు, ఇన్‌చార్జులతో ఇంటింటికీ పర్యటించారు. జగన్ హయాంలో తమకు జరిగిన మేలును అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ జగన్ స్టిక్కర్లను అంటించుకునేందుకు గ్రామస్తులు ముందుకొచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, సర్పంచి మేడేపల్లి రవికుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు వీరంకి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: డోకిపర్రులో 'జగనన్నే మా భవిష్యత్తు'కార్యక్రమాన్ని ప్రారంభించారు. వలంటీర్లు, గృహ సారథులు, ఇన్‌చార్జులతో ఇంటింటికీ పర్యటించి జగన్ హయాంలో తమకు జరిగిన మేలును అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ స్టిక్కర్లను అంటించారు. ఎంపీపీ కొడాలి సురేష్, కొండలమ్మ ఆలయ మాజీ చైర్మన్ కనుమూరి రామిరెడ్డి వైఎస్సార్ సీపీ నాయకులు బొడ్డు రమేష్, ముత్యాల రాజేష్ పాల్గొన్నారు.

కంకిపాడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలన నచ్చితే తిరిగి ఆశీర్వదించాలని వక్తలు విజ్ఞప్తిచేశారు. వైఎస్సార్ సీపీ పిలుపు మేరకు 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. మండలంలోని ఈడుపుగల్లు గ్రామంలో ఏఎంసీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికీ వెళ్లి ప్రజాభిప్రాయం సేకరించారు. పార్టీ జిల్లా నేత వీరమాచనేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మాదు శ్రీహరిరాణి, అగ్రిబోర్డు డైరెక్టర్ నకరికంటి శేఖర్, ఎంపీటీసీ బూరగ బాలాజీ, ఏఎంసీ వైస్ చైర్మన్ బిల్లా వెంకటేశ్వరరావు, నాయకులు షేక్ జమాల్, నాగదేశి బాలకృష్ణ, కె.వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ, షేక్ సుబాని, షేక్ షరీఫ్ పాల్గొన్నారు. కంకిపాడు పట్టణంలో జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. జగనన్న సచివాలయాల మండల చైర్మన్ రాచూరి చిరంజీవి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ రామి నేని రమాదేవి, పార్టీ జిల్లా నాయకులు మాదు వసంతరావు, తంబాబత్తుల ఓంకారం, బండి శ్రీనివాస్, అగ్రి బోర్డు డైరెక్టర్ జొన్నలగడ్డ నాగేశ్వరరావు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

కైకలూరు: ఇస్లాంపేటలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ప్రారంభించారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఇంటిగోడలు, సెల్‌ఫోన్లకు జగన్ ఫొటోను కార్య కర్తలు అతికించారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, మండల కోఆప్షన్‌సభ్యు లు సోమల శ్యాంసుందర్, దండే రవి ప్రకాష్, బా ష, గోట్రుపాట్రిక్‌పాల్,బంటుపల్లి సాధుకొండయ్య, మహమ్మద్ రఫీ, షేక్‌షాబుద్దీన్, అబ్దుల్‌హ మీద్, అబ్దుల్ సఫీ, ఫిర్దోస్ ఖాన్, సురేష్ పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. పట్టణంలోని 32, 35 వార్డుల్లో పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మాజీ కౌన్సిలర్లు వీరిశెట్టి నరసింహరావు, చింతల భాస్కరరావు ఆధ్వర్యంలో స్టిక్కర్లను అంటించారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మెరగుమాల కాళీ, జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు మలిరెడ్డి రవి, మున్సిపల్ తదితరులు పాల్గొన్నారు. నందివాడ గ్రామంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, మండల సచివాలయ కన్వీనర్ దేశిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వైఎస్సార్ సీపీ నాయకులు మలిరెడ్డి కృష్ణారెడ్డి, సరెళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కలిదిండిలో...

కలిదిండి-1 వ సచివాలయ పరిధిలో జగన్ననే మా భవిషత్తు - మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డీఎన్నార్ ప్రారంభించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, సర్పంచ్ మసిముక్కు మారుతీ ప్రసన్న, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, ఏలూరు జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టరు చాన్‌బాషా, ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవికుమార్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు,సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు.

ముదినేపల్లిలో..

మండలంలోని గురజలో ఎమ్మెల్యే డీఎన్నార్ పాల్గొన్నారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, సర్పంచ్ మంచాల సరస్వతీ, కోఆప్షన్ సభ్యుడు అల్లాభక్షు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, సొసైటీ అధ్యక్షుడు మేడూరి వెంకటేశ్వరరావు, శేషుబాబు, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

మండవల్లిలో...

మండవల్లి సచివాలయ పరిధిలో జగన్ననే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమన్వయకర్త పుత్తా ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర గౌడ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణతో కలిసి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) శుక్రవారం ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వం, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మధ్య పరిపాలనలో తేడాలని వివరించారు. ప్రజల అభిరాయాలను సేకరించారు. ఆయా గృహ యజమానుల అనుమతి మేరకు స్టిక్కర్లను అంటించారు. సీఎం జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు కట్టుబడి పనిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రజుమంలో ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము), పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ మెండా ఝాన్సీ, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ నాయకుడు చేబోయిన వీర్రాజు, ఏలూరు జిల్లా వైఎస్సార్‌సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, బోనం శేషగిరిరావు, ముంగర మల్లికార్జునరావు, గుడివాడ మురళీకృష్ణ, మెండా సురేష్, పసుపులేటి నాంచారయ్య, బోయిన సత్యనారాయణ, బుంగా రాణి, వల్లూరి శివరామకృష్ణ, కొల్లా సాయి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



మంటాడలో స్టిక్కర్లు అంటిస్తున్న గృహసారథులు, నాయకులు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, నాయకులు



గుడివాడలో లబ్ధిదారులకు పాలన గురించి వివరిస్తున్న నాయకులు



స్టిక్కర్లు అంటిస్తున్న ఎంపీపీ సురేష్, రామిరెడ్డి



ఈడుపుగల్లులో ప్రజాభిప్రాయం సేకరిస్తున్న ఏఎంసీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ఆరాధన

గుడివాడ టౌన్: ఏసుక్రీస్తు సిలువ మరణాన్ని స్మరిస్తూ గుడ్ ఫ్రైడే ఆరాధనలు పట్టణంలోని అన్ని క్రైస్తవ సంఘాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అన్ని సంఘాలలో వారి సంప్రదాయాల ప్రకారం ఆరాధనలు జరిపారు. స్థానిక ఏలూరు రోడ్‌లోని ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యంలో పట్టణంలో సిలువమార్గం నిర్వహించారు. సంఘ గురువులు సిలువను మోస్తూ ఊరేగింపు ప్రారంభించారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గల సీఎస్ఐ క్రైస్ట్ చర్చిలో ఆ సంస్థ బిషప్ టి.జార్జి కొర్నేలియస్ ముఖ్య అతిథిగా ఏసుక్రీస్తు సిలువపై నుంచి పలికిన ఏడు మాటలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా క్రీస్తు మాలాధారులు 40 రోజుల ఉపవాస అనంతరం దీక్షను విరమిస్తున్నారు.

కంకిపాడు: గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని క్రీస్తు విశ్వాసులు భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా కంకిపాడు ఆరోగ్యమాత దేవాలయంలో క్రీస్తు విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తొలుత పట్టణంలోని సీహెచ్‌సీ సెంటరు నుంచి ఆరోగ్యమాతా దేవాలయం వరకూ విశ్వాసులు, సంఘస్తులు, మాలధారులు బహిరంగ శిలువ మార్గంలో పాల్గొన్నారు. అనంతరం ఆరోగ్యమాతా దేవాలయంలో ఫాదర్ ఎం.సాల్మన్‌రాజు క్రీస్తు సందేశం వినిపించారు. దివ్యబలిపూజ సమర్పించి క్రీస్తు బోధనలు వినిపించారు. విచారణ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన క్రీస్తు విశ్వాసులు, సంఘస్తులు, సహాయ గురువులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: స్థానిక ఆర్సీఎం చర్చి ఫాదర్ మ్యాథ్యూ ఆధ్వర్యంలో శుక్రవారం శిలువ మార్గాన్ని ఏసు విశ్వాసులు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. క్రీస్తు వేషధారణలో శిలువను మేస్తున్న వేషధారి అందర్నీ ఆకట్టుకున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారుల వెంబడి నిర్వహించిన ఈ శిలువ మార్గంలో ప్రార్థనలు చేస్తూ..ఏసు కీర్తనలను ఆలపిస్తూ విశ్వాసులు కొనసాగారు. కార్యక్రమంలో ఆర్సీఎం కమిటీ పెద్దలు, అధికసంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

కై కలూరు: ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయమని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. కైకలూరులో గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఆర్‌సీఎం చర్చి రెవరండ్ ఫాదర్ గంటా ప్రవీణ్ ఆధ్వర్యంలో శిలువ మార్గం భక్తిశ్రద్ధలతో శుక్రవారం న్విహించారు. ఎమ్మెల్సీ వెంకటరమణ శిలువను మోశారు. క్రైస్తవులు పాల్గొన్నారు.

పామర్రు(పమిడిముక్కల): సీబీసీఎన్‌సీ సంస్థ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా రెవరెండ్ పీ రాజారత్నం ఆధ్వర్యంలో మండలంలోని ముత్రసిపాలెం, దేవరపల్లి, లంకపల్లి, కృష్ణాపురం, పమిడిముక్కల, వీరంకిలాకు, మేడూరు గ్రామాల్లో శుక్రవారం క్రీస్తు శిలువ సువార్త యాత్ర చేశారు. అధిక సంఖ్యలో భక్తులు యువకులు గ్రామస్తులు పాల్గొని వీధి వీధి తిరుగుతూ పాపులను రక్షించుటకు క్రీస్తు ఏసు లోకమునకు వచ్చేను అంటూ క్రీస్తు సిలువ సువార్త యాత్ర చేశారు. చర్చి కమిటీ పెద్దలు, సంఘస్తులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మండవల్లి: లోక రక్షకుడైన యేసుక్రీస్తు బోధనలు అనుసరించి తరించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. మండవల్లిలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా శుక్రవారం వారు కొద్దిసేపు శిలువ మోశారు. గుడ్ ఫ్రైడేని పురస్కరించుకుని శుక్రవారం మండవల్లి ఆర్సీఎం చర్చి వద్ద నుంచి భైరవపట్నం ఆర్సీఎం చర్చి వరకు సుమారు 3 కిలో మీటర్లు దైవ జనులు క్రీస్తు శిలువ మోశారు. భైరవపట్నం విచారణ గురువు కిషోర్, కిరణ్‌లు ఉపదేశించారు. మండవల్లి సర్పంచ్ మెండా ఝాన్సి, ప్రత్తిపాడు సర్పంచ్ బి.యేసోబురాజు, మెండా సురేష్ తదితరులు పాల్గొన్నారు. మండవల్లి, భైరవపట్నం, చావలిపాడు, ప్రత్తిపాడు, లోకుమూడి, నుచ్చుమిల్లి, కొర్లపాడు, అప్పాపురం, తక్కెళ్లపాడు, పులపర్రు తదితర 14 గ్రామాల దైవజనులు పాల్గొన్నారు.

పెదపూడి(మొవ్వ): గుడ్ ఫ్రైడే సందర్భంగా మొవ్వ మండలంలో పలు క్రైస్తవ ఆలయాల్లో ప్రత్యేక పార్థనలు నిర్వహించారు. ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. పెదపూడి శివారులోని ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ రెవరెండ్ పులపాక జాకబ్ సారథ్యంలో క్రైస్తవ విశ్వాసులు శిలువను మోస్తూ కూచిపూడి, పెదపూడి ప్రధాన రోడ్డుపై భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసు క్రీస్తు భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ, ఘంటసాల, పమిడిముక్కల, చల్లపల్లి, పామర్రు మండలాలలోని పలు గ్రామాల నుంచి విశ్వాసులు తరలివచ్చారు.



గుడ్లవల్లేరులో శిలువ మార్గం నిర్వహిస్తున్న ఏసు విశ్వాసులు



కైకలూరులో శిలువ మోస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ



మండవల్లిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా శిలువ మోస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

భవిష్యత్తు తరాలకు దిక్సూచి సీఎం జగన్

- ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ
- కోరుకొల్లులో గడప గడపకు మన ప్రభుత్వం

కైకలూరు (కలిదిండి): భవిష్యత్తు తరాలకు దిక్సూచిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిలుస్తాయని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కోరుకొల్లులో గపడ గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులకు గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే డీఎన్నార్ ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ఇటీవల ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం దేశ చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. రానున్న రోజుల్లో వైఎస్సార్ సీపీ విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు. మండవల్లి ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీ రామ దుర్గాప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవికుమార్, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, గ్రామ ఉప సర్పంచ్ చన్నంశెట్టి నాగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, కోరుకొల్లు ఎంపీటీసీ చన్నంశెట్టి శిరీష, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ అధ్యక్షులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

రేపు కంటి వైద్య శిబిరం

గుడ్లవల్లేరు: అంగలూరు జ్ఞానసాయి మందిరంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మి దంపతులు శుక్రవారం తెలిపారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా ఫౌండేషన్) ఆధ్వర్యంలో శంకర ఐ ఫౌండేషన్ ఈ శిబిరాన్ని దుగ్గిరాల చిన్నబ్బాయి, శ్రీమతమ్మ జ్ఞాపకార్థం చేపట్టనున్నారని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని నేత్ర రుగ్మతలు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు.

ఖాజాలకు దుస్తులు బహూకరణ



నూతన వస్త్రాలు బహూకరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గుడివాడ టౌన్: రంజాన్ మాసంలో మసీదుల్లో ఖురాన్ చదివే ఖాజాలకు వైఎస్సార్ సీపీ నాయకులు నూతన వస్త్రాలను బహూకరించారు. గుడివాడ నియోజకవర్గంలోని ముస్లింలకు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్ని వేళలా అండగా ఉంటారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అన్ని మసీదులలో జరిగిన ప్రార్థనలలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలు చేస్తారని దీక్ష విరామం అనంతరం సాయంత్రం ఇఫ్తార్‌లో భాగంగా మసీదులలో గంజి ఏర్పాటుకు ఖర్చులు ఉంటాయన్నారు. మసీదుల భక్తుల సంఖ్యను బట్టి ఆ ఖర్చులు వేరు వేరుగా ఉంటాయని వాటిని పూర్తిగా ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఏర్పా టు చెయ్యాలని నిశ్చయించుకున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని మసీదులలో కమిటీ వారు ఏర్పాటు చేసిన లెక్కల ప్రకారం ఖర్చుల మొత్తాన్ని కమిటీ సభ్యులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ బాజీ, సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్, ముస్లిం నాయకులు రహమ్‌తుల్లా బేగ్, రజక్ భాషా, కరీముల్లాబేగ్, ఖాదర్‌బేగ్, షకీర్, షమ్ము, ఆలీబేగ్, అబ్దుల్ రహీం, పాల్గొన్నారు.

శరవేగంగా రోడ్ల నిర్మాణం

మోపిదేవి: కోసూరువారిపాలెం నుంచి ఉత్తరచిరువోలులంక మీదగా వెంకటాపురం వరకు రింగ్ బీటీ రోడ్డు పనులు త్వరితగతిన సాగుతున్నాయి. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు 4.1 కిలో మీటర్ల నుంచి 10 కిలో మీటర్ల రోడ్డుకు సుమారు 6 కిలో మీటర్ల వరకు ఎస్ఆర్ గ్రాంటు రూ. 2.50 కోట్లతో శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. ఈ రోడ్డుతో కోసూరువారిపాలెం, మేళ్లమర్తిలంక, ఉత్తరచిరువోలులంక, టేకుపల్లి, వెంకటాపురం గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.